## రూ.10 లక్షలు ఖర్చు పెట్టినా ఓటమి

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాని గ్రామంలో ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ఎన్నికల్లో ఓటు వేయడానికి డబ్బు, మద్యం పంపిణీ చేయడం తెలిసిందే. అయితే, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఒక అభ్యర్థి, ఎన్నికల ముందు గ్రామస్థులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేసుకున్నాడు.


# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | ఆదివారం | 14-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:325 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### ఢిల్లీలో 'తీవ్ర'స్థాయికి
# వాయు కాలుష్యం

- కాలుష్య కోరల్లో దేశ రాజధాని
- 400 దాటిన వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)
- 'గ్రాప్' మూడో దశ ఆంక్షలను అమలు చేసిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల బీఎస్-4 డీజిల్ వాహనాలపై నిషేధం

న్యూఢిల్లీ,డిసెంబర్13,(నిజం చెప్తాం)
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత 'తీవ్ర' కేటగిరీకి పడిపోవడంతో, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ శనివారం కీలక నిర?యం తీసుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కింద మూడో దశ ఆంక్షలను తక్షణమే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది.

### కేరళ అభివృద్ధి
# బీజేపీతోనే సాధ్యం

## క్షేత్రస్థాయిలో కార్యకర్తల కృషి వల్లే బీజేపీ గెలిచిందన్న మోదీ

- స్పందించిన మోదీ, శశిథరూర్
- కేరళ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని వ్యాఖ్య
- నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఈ ఎన్నికలు నిదర్శనమన్న శశిథరూర్
- కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు
- తిరువనంతపురంలో బీజేపీ చారిత్రాత్మక విజయం



డిసెంబర్13,(నిజం చెప్తాం)
తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు అని ఆయన అభివరి?ంచారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్‌ను ఓడించడానికి క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన క ృషి కారణమని ఆయన పేర్కొన్నారు.తిరువనంతపురంలో గెలుపు కోసం క ృషి చేసిన బీజేపీ కార్యకర్తలను ఆయన అభినందించారు. కేరళ అభివ ృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఇదే విషయాన్ని తిరువనంతపురం ప్రజలు విశ్వసించారని అన్నారు. తిరువనంతపురం అభివద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బీజేపీ క ృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ నేతలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను తాను చాలాసార్లు ప్రశ్నించానని, వారి పాలన నుంచి ప్రజలు బయటపడాలని కోరుకున్నారని అన్నారు.

# ఉప్పల్‌లో భద్రత కట్టుదిట్టం

ఫోక్ సాంగ్స్‌తో ఆకట్టుకున్న సిప్లిగంజ్, మంగ్లీ
ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో భారీ భద్రత

- సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున రేవంత్ రెడ్డి, అపర్ణ టీమ్ తరఫున మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్
- ఉప్పల్ స్టేడియానికి చేరుకున్న రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, మెస్సీ




హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెప్తాం)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. స్టేడియంలో మెస్సీ మేనియా వెల్లివిరిసింది. అభిమానులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. మెస్సీ అభిమానులు జెర్సీ నెంబర్ 10తో స్టేడియానికి తరలి వచ్చారు. స్టేడియం, పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం రేవంత్ రెడ్డి, మెస్సీ ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. సింగరేణి ఆర్ఆర్, అపర? జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. రేవంత్ రెడ్డి సింగరేణి ఆర్ఆర్ తరఫున, మెస్సీ అపర? జట్టు తరఫున బరిలోకి దిగుతున్నారు.కోల్‌కతా ఘటనతో హైదరాబాద్ నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. అంతకుముందు స్టేడియంలో మ్యూజికల్ నైట్, లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు పాటతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. మంగ్లీ, సిప్లిగంజ్ తమ ఫోక్ సాంగ్స్‌తో అలరించారు.



### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌కు
# ఐఎస్ఐ ముప్పు

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను టార్గెట్ చేసిన ఐఎస్ఐ
- మధ్యప్రదేశ్ డీజీపీకి లేఖ రాసిన కేంద్ర హోం శాఖ
- ప్రస్తుతం ఉన్న జెడ్ ప్లస్ భద్రతను మరింత కట్టుదిట్టం

న్యూఢిల్లీ,డిసెంబర్13,(నిజం చెప్తాం)
కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు పొంచి ఉన్నట్లు కేంద్ర హోం శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో, ఆయనకు కల్పిస్తున్న జెడ్ ప్లస్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### ఒక్కరోజు ధాన్యం కొనుగోళ్లలో రికార్డు సృష్టించిన
# కూటమి సర్కారు

- ఒక్కరోజే 1.46 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు
- 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామన్న ప్రభుత్వం
- వైసీపీ హయాంలోని రూ.1,674 కోట్ల బకాయిలు క్లియర్
- పండ్లు, చేపల ఉత్పత్తిలో ఏపీకి దేశంలోనే అగ్రస్థానం

అమరావతి,డిసెంబర్13,(నిజం చెప్తాం)
రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసిన కూటమి ప్రభుత్వం, ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించిందని పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.



శనివారం ఆయన మంగళగిరిలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, ధాన్యం విక్రయించిన రైతులకు కేవలం 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, తద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రజలు ఓటుతోనే
# గుణపాఠం చెప్పారు

- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య
- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ఎమ్మెల్యే హరీశ్ రావు




హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెప్తాం)
అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట, ఘనపూర్ మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన 26 మంది నూతన సర్పంచులు ఈరోజు హరీశ్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ మద్దతుదారు అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించినప్పటికీ తమ కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని, ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని అన్నారు.




### పుంజుకుంటున్న ఇండిగో
# కార్యకలాపాలు


- సాధారణ స్థితికి ఇండిగో సేవలు
- వరుసగా రెండో రోజు 2000కి పైగా విమానాలు నడిపిన ఇండిగో
- ఇటీవలి అంతరాయాల తర్వాత కార్యకలాపాలు సాధారణ స్థితికి

న్యూఢిల్లీ,డిసెంబర్13,(నిజం చెప్తాం)
ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 2000కి పైగా విమానాలను నడిపినట్లు శనివారం కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల ప్రారంభంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడి, దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

### కాలానికి అనుగుణంగా
# మారడానికి సిద్ధం

## మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన చర్యలతో విజయం సాధిస్తాం

- ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యాఖ్య
- భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న అనిల్ చౌహాన్
- విధుల్లో నిర్లక్ష్యం పనికి రాదని, ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులన్న అనిల్ చౌహాన్
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్



న్యూఢిల్లీ,డిసెంబర్13,(నిజం చెప్తాం)
మాటలతో యుద్ధాలను గెలవలేమని, స్పష్టమైన చర్యల ద్వారానే విజయం సాధ్యమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రకటనలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు.

### స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి
# అనుకూలంగా ఉంటాం

- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని విమర్శ
- కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్
- ప్రజా సమస్యలను పక్కన పెట్టి మెస్సీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఆడుతున్నారని మండిపాటు
- పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్



హైదరాబాద్,డిసెంబర్13,(నిజం చెప్తాం)
స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. స్థానిక ఎన్నికలు సహజంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని, కానీ గెలిచిన వారిలో చాలామందిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు.తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్?బాల్ మ్యాచ్ ఆడుతున్నారని మండిపడ్డారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేసి చూపెడతా

**- ఆకు పాముల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని ప్రార్థన.**




కోదాడ, డిసెంబర్ 13(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచిగా నన్ను ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి విలాస కవి వసుంధర రమేష్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామములో ఉన్న విద్యావంతులు మేధావులు రైతులు ఆలోచించి తమ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరినారు నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు తన గుర్తు బ్యాట్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కేశగాని వెంకటేశ్వర్లు, సునికి జై చంద్ర రెడ్డి, పొలం పల్లి వెంకటేశ్వర్లు, పోలంపల్లి వీరబాబు, నారాయణ, నాగేశ్వరరావు, నారాయణ చింతల శ్రీనివాస్, జిల్లా వెంకటేశ్వర్లు, సైదులు తాళ్లపాక అర్జున్ తదితరుల పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్

**- టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక**



గరిడేపల్లి డిసెంబర్ 13 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ త్రిపురం సీతారాం రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. శనివారం రోజు మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపిపి పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటీసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండా నర్సిరెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో కూడా తన కాంగ్రెస్ పార్టీలోనే సర్పంచిగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. అనంతరం పరిస్థితుల ప్రభావం వలన పార్టీ మారినా కానీ, సంతృప్తిగా పార్టీలో కొనసాగలేదని అన్నారు. అందుకే తాను రాజకీయ అరంగేట్రం చేసిన కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుకున్నానని అన్నారు. అంతేకాకుండా ఈసారి ఎన్నికలలో కూడా భారీ మెజారిటీ రావడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ నగర్‌లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు హెల్త్ క్యాంప్

**- 30 ఏళ్లు పైబడినవారికి షుగర్, బీపీ, క్యాన్సర్ స్క్రీనింగ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మణుగూరు ఆధ్వర్యంలో మణుగూరు పరిధిలోని గాంధీ నగర్‌లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు కోసం హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ షుగర్, బీపీ, క్యాన్సర్ సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో షుగర్, బీపీ గుర్తించిన వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని, రోజూ వ్యాయామం, ప్రాణాయామం చేయాలని, మానసిక వత్తిడిని తగ్గించుకునే విధానాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష , ఎం.హెచ్.హెచ్.పి నాగమణి, ఆశా కార్యకర్త రత్తమ్మ పాల్గొని సేవలందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన ఉప్పుసాక నూతన పాలకవర్గం

**- నూతన సర్పంచ్ వర్స మంగమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ ఆధ్వర్యంలో ఉప్పుసాక పంచాయతీ నూతన సర్పంచ్ వర్స. మంగమ్మతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మణుగూరులోని ఎమ్మెల్యే నివాసంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాసేవలో నిబద్ధతతో పని చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పుసాక పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం -కాంగ్రెస్ నేతలు

భద్రాచలం డిసెంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడారుఈ సందర్భంగా భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనంగా గెలిపించిన ప్రజలకు, అలాగే ఎన్నికల విజయానికి కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష , ఉప సర్పంచ్ రత్నం కవిత, 1వ వార్డు మెంబర్ చెంచు సుబ్బారావు,2వ వార్డు మెంబర్ బొంబోతుల రాజీవ్,3వ వార్డు మెంబర్ బొంత రమణ,5వ వార్డు మెంబర్ నర్రా వాణి, 8వ వార్డు మెంబర్ పెద్దినేని లక్ష్మీ,9వ వార్డు మెంబర్ కారం సుజాత,10వ వార్డు మెంబర్ నిట్ట రాజు, 11వ వార్డు మెంబర్ భుక్య సుశీల, 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు, 13వ వార్డు మెంబర్ తాటి ఉదయ్ కుమార్,15వ వార్డు మెంబర్ సున్నం ఈశ్వరి,17వ వార్డు మెంబర్ సున్నం భూ లక్ష్మీ,18వ వార్డు మెంబర్ జాగ్గా కుమారి,19వ వార్డు తుర్రం మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై తనదైన శైలిలో పోరాడగలిగిన, తుర్రంమహేష్ గెలిపించుకున్న 19వ వార్డు ప్రజలు...



భద్రాచలం డిసెంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికలలో 19వ వార్డు సిపిఐ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన.తుర్రంమహేష్, సిపిఐ నాయకుడు,మహేష్, భద్రాచలం ప్రాంతంలో మహేష్, సిపిఐ నుండి ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి, పోరాట గుణం కలిగిన ప్రజలు 19వ వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించడం హర్షించదగ్గ విషయం..ఇంతటి అఖండ మెజారిటీతో వైద్యాన్ని ఇచ్చినటువంటి 19వ వార్డు ప్రజలకు, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు,కి, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌పొదెం వీరయ్య,కి సిపిఐరవి,శ్రీను, రామారావు, అడపాల వెంకటేశ్వరరావు, రాంబాబు, ముత్యాలు,ఇతర ముఖ్య నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను...

# దళితులకి ఆత్మ గౌరవమే ముఖ్యం

**- ఏంఎస్ఎఫ్.. జాతీయ అధ్యక్షులు డాక్టర్ సోమశేఖర్ మాదిగ**



నాగారం డిసెంబర్13.నిజం చెపుతాందళితులు ఆత్మ గౌరవంతో బతకాలని ఎవరి దగ్గర దాన్ని కుదవ పెట్టకూడదాని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ అన్నారు.మండల పరిధిలోని ఈటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన వంగూరి దామోదర్ ను శనివారం నాడు వారి ఇంటి దగ్గర కలిసి వారికి శాలువా కప్పి సన్మానించారు.వారితో పాటు వార్డు మెంబర్లని కూడ అభినందించారు.ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక మంది దళిత సామజిక వర్గం నుండి ఎన్నిక కావటం అనేది మంచి పరిణామం అని అన్నారు. అందులో భాగంగా ఈటూరు గ్రామ పంచాయతీ జనరల్ స్థానంలో మాదిగ సామజిక వర్గం నుండి దామోదర్ పోటీ చేసి విజయం సాధించటం అనేది ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు.అతి తక్కువ సమయంలో కేవలం మూడు, నాలుగేళ్ళ కాలంలోనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మనసుని గెలుచుకొని ఇప్పుడు సర్పంచ్ గా గెలవటం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు తనకి ఇచ్చిన అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహించి.గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి అందరికి ఆదర్శనంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇటీవల ఎన్నికైన వార్డు మెంబర్లు బోడ అంజయ్య,దేవి సందీప్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు వెంకటేష్,గోపి,బోడ నాగరాజు,అవిలయ్య,ఉపేందర్,అవిలయ్య,దిలీప్,కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# గుండె ఆగిన వారికి సీపీఆర్ రక్ష

**- డా. అభిరామ్ స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన-**




కోదాడ, డిసెంబర్ 13(నిజం చెపుతాం)అత్యవసర వైద్య సేవల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయిన వ్యక్తికి మళ్లీ ప్రాణం పోసే శక్తి కేవలం సీపీఆర్‌కే ఉందని డాక్టర్ అభిరామ్ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్వాస ఆగినప్పుడు వెంటనే స్పందించి సీపీఆర్ చేస్తే మృత్యు అంచుకు వెళ్లిన వ్యక్తిని తిరిగి తీసుకురావచ్చని అన్నారు. సిపిఆర్ ఏ విధంగా చేయాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఎస్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలను ఆయన అభినందించారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సమన్వయకర్తలు వెంపటి వెంకట రమణ, ఓరుగంటి ప్రభాకర్ సభ్యులు చిట్టిప్రోలు నారాయణ, కందిబండ నాగేశ్వర రావు, అర్వపల్లి హన్మంతరావు తదితర ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురంలో తల్లీ-కొడుకు అరుదైన విజయం



నాగారం డిసెంబర్13.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన రాజకీయ ఘట్టం చోటుచేసుకుంది. ఒకే ఇంటి నుంచి తల్లి%--%కొడుకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగి, ఇద్దరూ వార్డు సభ్యులుగా విజయం సాధించడం గ్రామవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.సుంకరి భద్రమ్మ కాంగ్రెస్ పార్టీ మద్దతు పొందిన అభ్యర్థిపై 44 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, ఆమె కుమారుడు సుంకరి లింగయ్య 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తల్లి%--%కొడుకులు ఇద్దరూ ఒకేసారి ఎన్నికల్లో గెలవడం లక్ష్మాపురం గ్రామ చరిత్రలోనే అరుదైన సంఘటనగా గ్రామస్తులు పేర్కొంటున్నారు.వారి విజయం గ్రామంలో హాట్‌టాపిక్‌గా మారగా,ప్రజల విశ్వాసమే తమ గెలుపుకు కారణమని భద్రమ్మ, లింగయ్యలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ విజయంపై గ్రామస్తులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# బిక్షాటన చేస్తున్నా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కోదాడ, డిసెంబర్ 13(నిజం చెపుతాం) సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ముస్లింలకు పవిత్రమైన రోజు అయిన శుక్రవారం నాడు చలిలో వణుకుతూ మసీదుల వద్ద బిక్షాటన చేస్తున్న వృద్ధులకు, అనాధలకు దుప్పట్లను ను పంపిణీ చేశారు. సమాజంలో నిరక్షరాస్యులు, నిరుపేదలకు సహాయ, సహకారాలు అందిస్తూ అండగా నిలవాలని సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలేమియా, యస్ దాని, హసన్ జానీ, తిరుపతమ్మ, వీరబాబు, రాంబాబు, హుస్సేన్, శ్రీనివాసరావు, భ్రమరాంబ, రఘు తదితరులు పాల్గొన్నారు.



# మాకు సర్పంచ్ గా లావుడియా ద్వాలీ కావాలి

**- మహేంద్రుడే గెలవాలి**
**- భోజ్యతండ గ్రామపంచాయతీ ప్రజల ప్రతినోటా ఇదే మాట.**



నిజం న్యూస్ డిసెంబర్ 13, (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము): బోజ్య తండా గ్రామపంచాయతీలో ప్రజాసేవకు నేను సిద్ధం అవకాశం ఇవ్వండి అంటూ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి గెలిపించండి అభివృద్ధి వైపు నడిపించండి అని లావుడియా ద్వాలి మీడియా ముఖంగా తెలియజేశారు. విద్యాభివృద్ధి గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని నిస్వార్థ రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేదిక అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఆశతో రాజకీయాల్లోకి వచ్చేవాలకి కాదు ఆశయంతో రాజకీయాలకు వచ్చే వారికి ఆదరించండి అభిమానించి అభివృద్ధి చేసి చూపిస్తామని లావుడియా ద్వాలీ తెలియజేశారు.ప్రతి ఇంటికి తాగు నీరు.స్వచ్ భారత్ కార్యక్రమాలు.గ్రామంలో నిలిచిపోయిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని స్వతహాగా ముందుకు తీసుకువచ్చి గ్రామపంచాయతీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఓటర్ మహాశయులంతా ఈ ఒక్క సారి ఆశీర్వదించి గెలిపించగలరని తెలియజేశారు.

# రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో సత్తా చాటుతాం : ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్




సోమాజిగూడ, డిసెంబర్ 13(నిజం చెప్తాం): దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో ఇప్పటికే క్రియాశీలక రాజకీయాలలో రాణిస్తున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐ యు ఎం ఎల్ ) రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా సత్తా చాటుతామని లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ షకీల్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇప్పటికే సేవారంగంలో,క్రియాశీలక రాజకీయాలలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేతలు రాణిస్తున్నారని ముున్ముందు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక, జి హెచ్ ఎం సి ఎన్నికల్లో కూడా ఐ యు ఎం ఎల్ పోటీ చేస్తుందని అన్నారు. తెలంగాణలో న్యాయం, సాధికారతతో కూడిన కొత్త శకానికి నాంది పలుకుతూ నేటి నుండి రాష్ట్ర రాజకీయాల్లో అధికారికంగా అడుగుపెడుతునట్లు ఆయన తెలిపారు. మైనార్టీలు, దళితులు, బీసీలు అణగారిన వర్గాల సమగ్ర సాధికారత కోసం, సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా లీగ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షాహీద బేగం,అసిరేయా అహ్మద్ అల్ కసేరి,షేక్ చాంద్ పాషా,సయ్యద్ ఫయాజ్ హాష్మీ,మహమ్మద్ ఫజల్,షేక్ బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా




శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ లయన్ డా. త్రిమూర్తులు పొన్నాడకు అవార్డు, హైదరాబాద్ హైటెక్ సిటీ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎటు టెక్స్ట్వ %--% 2025 కార్యక్రమంలో విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ లయన్ డా. త్రిమూర్తులు పొన్నాడ కి స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు 2025%--%26 ను ప్రదానం చేశారు.విద్యా రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో చూపుతున్న నాయకత్వం, విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న నూతన ఆవిష్కరణలకు గాను ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం డిసెంబర్ 13, 2025 న విద్యావేత్తలు, పరిశ్రమల ప్రముఖులు, దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతినిధుల సమక్షంలో జరిగింది. ఈ సందరరేగా లయన్ డా. త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ, ఈ అవార్డు తనతో పాటు విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమిష్టి క ృషికి గుర్తింపు గా పేర్కొన్నారు.

# మాదాపూర్ చంద్రనాయక్ తాండ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్....

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మధ్యాహ్న భోజనంలోని పాయసం ఫుడ్ పాయిజన్ అవడం వల్ల అస్వస్థతకు గురైనట్టు ప్రాథమికంగా నిర్ధారించిన అధికారులు....మధ్యాహ్న భోజనం చేసిన గంట తర్వాత కడుపునొప్పి తో బాధపడ్డ విద్యార్థులు....పరిస్థితి ని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన టీచర్ లు....అస్వస్థతకు గురైన 44 మంది విద్యార్థులను కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కు తరలింపు....ప్రస్తుతం 38 మంది విద్యార్థులు కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆరుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండటంతో నానక్ రాం గూడా రెయిన్బో హాస్పిటల్ కు తరలించిన అధికారులు..





# ఆర్టీసీ డీఎం గారు ఇటు చూడండి-సార్.!


### - షాద్‌నగర్-ఆమనగల్ రూట్‌లో బస్సులు పెంచాలి



షాద్ నగర్ డిసెంబర్ 13 (నిజం చెపుతాం )బీషాద్‌నగర్ నుండి కేశంపేట్, తలకొండపల్లి, ఆమనగల్ తదితర ప్రాంతాలకు ఉదయం వేళల్లో ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఉదయం ఆఫీస్ పనులు, పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రులు తదితర అవసరాల కోసం ప్రజలు హడావిడిగా ప్రయాణం చేయాల్సి వస్తుండగా, ఈ రూట్‌లో బస్సుల సంఖ్య అత్యంత తక్కువగా ఉండటంతో పరిస్థితి దయనీయంగా మారింది.బస్సులు తక్కువగా ఉండటంతో అవి పూర్తిగా నిండిపోతున్నాయి. ప్రయాణికులు అధికంగా ఉండటంతో డ్రైవర్లు కొన్ని చోట్ల బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపిన బస్సుల్లోనూ ఎక్కేందుకు కాలు పెట్టే స్థలం కూడా లేకుండా కిక్కిరిసిన పరిస్థితి నెలకొంటోంది.ఈ సమస్య వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి కార్యాలయాలకు చేరుకోలేకపోతున్నారు. అలాగే విద్యార్థులు, కూలీలు, వ్యాపార పనులపై వెళ్లే ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా, బస్సుల సంఖ్య మాత్రం పెరగకపోవడం ప్రజలను నిరాశకు గురి చేస్తోంది.కాబట్టి ఆర్టీసీ ఉన్నతాధికారులు, ముఖ్యంగా డిపో మేనేజర్ గారు ఈ సమస్యపై తక్షణమే స్పందించి షాద్‌నగర్ నుండి కేశంపేట్, తలకొండపల్లి, ఆమనగల్ రూట్‌లలో ఉదయం వేళల్లో అదనపు బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు."లేకపోతే సిటీ బస్సు లకు మనుమతి ఇవ్వండి".. ప్రజల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని బస్సుల సంఖ్య పెంచితే, ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడమే కాకుండా ఆర్టీసీకి ఆదాయం కూడా పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రజల కష్టాలు గమనించి, సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బజార్ హత్నూర్ మండలం దహెగాం గ్రామంలో జోరందుకున్న ప్రచారం

### - కాంగ్రెస్ అభ్యర్థి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్



నేరడిగొండ / బజార్హత్నూర్ 13(నిజం న్యూస్, రిపోర్టర్ ):ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని దహెగాం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో డిసిసి అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ పాల్గొన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలకు చేసేంది ఏమి లేదని,గ్రామాలను అభివ ృద్ధి చేసుకోవాలంటే ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ని గెలిపించుకుంటే అభివ ృద్ధి జరుగుతుందన్నారు. పోయిన సర్కరు ఏఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లను ఇవ్వలేదని, కానీ ప్రజా ప్రభుత్వం రెండు యేండ్లలో బోథ్ నియోజకవర్గనికి వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిందాన్నారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నా కేసీఆర్ ఏఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం రెండు యేండ్లలో 60 వేలకు పైగా ఉద్యోగలు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భారతి బాయి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించుకొని గ్రామాలను అభివ ృద్ధి చేసుకోవాలన్నారు.గ్రామంలో ఏ అవసరం ఉన్న తనకు సంప్రదించాలని తాను ఎల్ల వేళల అందుబాటులో ఉంటానన్నారు. ప్రచార కార్యక్రమం లో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ రాజ్ గౌడ్ సేవాసమితి అధ్యక్షులు శ్రీ సో యంబాపు రావ్ గ్రంథాలయ చేర్మెన్ మల్లెపూల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యేప్ప పూజకి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మజీద్ బండ లోని కొడిచర్ల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వామి వారి క ృప కటాక్షం మీ బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు అందరికి అందాలి అని ఆహ్ దేవుడిని మనసూర్తీగా కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో అనిల్ కుమార్ యాదవ్, మహేందర్ ( టీంకు ), రాము, మనోజ్, నాగరాజు, యాదయ్య కుటుంబ సభ్యులు, స్వాములు, భక్తులు పాలుగోన్ని విజయవంతం చేసారు.



# రెండవ విడత పంచాయతీ ఎన్నికల కొరకు 800 మంది పోలీసు అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు






ప్రతి గ్రామంలో పకడ్బందీగా భద్రత చర్యలు చేపట్టాం అని జిల్లా ఎస్పీ తెలిపారు అదేవిధంగా పలు సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు చేపట్టాం శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపిఎస్ 14 తారీకు నా జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రత చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు పంచాయతీ ఎలక్షన్ బందోబస్తు సందరరేగా జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రత్యేక దిశ నిర్దేశాలు జారీ చేశారు ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ ంగా పర్యవేక్షించేలా బలగాలను మోహరింపు నియోజకవర్గాలు గా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్ సాధారణ అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు ఎన్నికల సమయంలో ఇలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు ప్రజలు అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఇన్స్పెక్టర్లు ఆర్ ఐ లు ఎస్సైలు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చొడ డిసెంబర్ 13(నిజం చెపుతాం): మండల కేంద్రలంలోని ధాబ( కె) గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన జాదవ్ శాంక బాయి శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా శాంకబాయి సర్పంచ్ గా అలాగే వార్డు మెంబర్లుగా సునీత బాయి, రాథోడ్ సుజాత, రాథోడ్ మీనాక్షి, కె విలాస్, జికె శాంత బాయి, జాదవ్ లలిత బాయి, డి నీలబాయి, రాథోడ్ సంగీత లు గెలుపొందినందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయనను సన్మానించి అభినందించారు.



# ఎన్నికల ప్రచారంలోడిసిసిబిచైర్మన్ అడ్డి బోజారెడ్డి

### - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఆడే గజేందర్.....



ఆదిలాబాద్ డిసెంబర్ 13(నిజం చెపుతాం) :తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచి అభ్యర్థి సీడం లక్ష్మణ్ తరుపున ప్రచారంలో పాల్గొని శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి (కత్తెర) గుర్తు పై ఓటు వేసి లక్ష్మణ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన అన్నారు. ఆయతో పాటు మాజీ జడ్పిటిసి సభ్యులు గోక గణేష్ రెడ్డి,బొల్లారపూ బాపన్న,మండలఅధ్యక్షులు కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.వెంకన్నయాదవ్, ప్రతాప్ గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా- ఆడే గజేందర్...



ఇచ్చోడ డిసెంబర్ 13(నిజం చెపుతాం): నేరడిగొండ మండలంలోని పలు కాలానిలో కాంగ్రెస్ పార్టీ బలపరచి అభ్యర్థి ఇరానేసే%--% ఖాజాభాయ్ తరుపున పలు కాలనీలో ప్రచారంలో పాల్గొనీ శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను ఎన్నుకోవాలి,గెలిచిన ప్రతినిధులు పారదర్శకంగా అభివ ృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి (ఉంగరం) గుర్తు పై ఓటు వేసి ఇరానేసే %--%ఖాజా బాయ్ ని ఘన మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు నారాయణ సింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి మండల మైనార్టీ సెల్ చైర్మన్ వకీల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ సింగ్,ఎండి సద్దాం, ఆత్రం నాగేష్,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్ లకు ఘన సన్మానం

జన్నారం,డిసెంబర్ 13,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలోని కామన్ పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉప సర్పంచ్ తేజవాత్ భరత్ నాయక్ లను కామన్ పల్లి గ్రామ ఎస్టి కాలనీవాసులు ఘనంగా శాలువాతో సత్కరించారు.2014 స్థానిక ఎన్నికల్లో పేరం శంకరవ్వ,2019 లో పేరం మానస గెలుపొందగా,వారు చేసిన అభివ ృద్ధిని చూసి 2025 స్థానిక ఎన్నికల్లో పేరం శ్రీనివాస్ ను కామన్ పల్లి గ్రామస్తులు 102 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించి,విజయ భేరి మోగించారు. సన్మాన కార్యక్రమం అనంతరం సర్పంచ్ శ్రీనివాస్,భరత్ నాయక్ లు మాట్లాడుతూ..గ్రామాన్ని అభివ ృద్ధి బాటలో నడిపించడానికి ముందు వరుసలో ఉంటామని,ప్రజలకి ఎలాంటి సమస్యలు ఉన్నా సాయం చేయడంలో ముందుంటామని వారు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆడేగామ కే ఉప సర్పంచ్‌గా బద్ధం రాంచందర్‌రెడ్డి

ఇచ్చోడ డిసెంబర్ 13(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ఆడేగామ( కే) గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా బద్ధం రాంచందర్ రెడ్డి ఎంపిక కావడంతో... కాలనీవాసులు బద్ధం రాంచందర్ రెడ్డి ని... సర్పంచ్ రేసు అనసూయ భర్త సీనియర్ టిడిపి నాయకులు రేసు పోతారెడ్డి లను పూల హారాలతో, శాలువాతో... సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్, మరియు నేను... వార్డు సభ్యులు మొత్తం పాలకవర్గం కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు...



# ఎన్నికల విధులు అప్రమత్తతతో నిర్వహించాలి

డిసెంబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బస్సు ఎక్కి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ఎన్నికల విధుల్లో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద నుంచి బస్సుల ద్వారా వెళ్తున్న ఎన్నికల పోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బస్సు ఎక్కి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను, సిబ్బందిని కోరారు.



# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదు





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

డిసెంబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆడే గజేందర్

**- నేరడిగొండ మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా - ఆడే గజేందర్.**



నేరడిగొండ డిసెంబర్, 13(నిజం న్యూస్, రిపోర్టర్ ):నేడు నేరడిగొండ మండలంలోని పలు కాలానిలో కాంగ్రెస్ పార్టీ బలపరచి అభ్యర్థి ఇరాానే%--% ఖాజాభాయ్ తరుపున పలు కాలనీలో ప్రచారంలో పాల్గొనీ వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను ఎన్నుకోవాలి,గెలిచిన ప్రతినిధులు పారదర్శకంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి (ఉంగరం) గుర్తు పై ఓటు వేసి ఇరాాసే %--%ఖాజా బాయ్ ని ఘన మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు వారి వెంట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు నారాయణ సింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి మండల మైనార్టీ సెల్ చైర్మన్ వకీల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ సింగ్,ఎండి సద్దాం, ఆత్రం నాగేష్,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం...

**- ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం...- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - లింగంపల్లి విలేజ్ కమ్యూనిటీ భవనం పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో పలు సమస్యలపై మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న కమ్యూనిటీ భవనంను త్వరలోనే పూర్తిచేయిస్తానని స్థానికవాసులు రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ఒకే తాటిపై ఉండి కమ్యూనిటీ భవనంలో ఏవైనా అధికారిక సమావేశాలు, విలేజ్ అభివృద్ధికి సంబంధిత సమావేశాలు ఇతర కల్చరల్ ఈవెంట్స్ నిర్వహించుకునేలా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన రోడ్లు త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణ పై ఆరా తీశారు. త్రాగునీటి క్లోరినేషన్ దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, అవసరం ఉన్న చోట నూతన స్ట్రీట్ లైట్స్, ప్రధాన కూడలిలలో ఐ మాస్ లైట్స్ ను దశల వారిగా ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఫోన్ లో ఆదేశించారు. 10 సంత్సరాలుగా కార్పొరేటర్ గా ఉండి డివిజన్ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలు ఎమ్మెల్యే సహకారంతో కల్పించానని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, కృష యాదవ్, సోమయ్య, జనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, రాజా రెడ్డి, వెంకటేశ్వర్లు, పాశం బాలరాజ్, పాశం రాజు, బ్యాగరి రాజు, వి రాజు యాదవ్, శశి కిరణ్, నిజాం, సురేష్ రాథోడ్, సయ్యద్ గఫుర్, కిషోర్ యాదవ్, కిరణ్ యాదవ్, రవి, పిల్లి అనిల్, భరత్ గౌడ్, ముబీన్, నవీన్ గౌడ్, మల్లేష్, వినయ్, విక్కీ, విజయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.





# తన గొప్ప మనసుని చాటుకున్న అల్లావుద్దీన్ పటేల్.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్ ఆర్థిక సహకారం తో ప్రేమ నగర్ బ్లాక్ 2 అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి స్లాబ్ కి సిమెంట్ బాగ్స్ ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మారబోయిన రవి యాదవ్,మల్లారెడ్డి, సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అల్లావుద్దీన్ మైనారిటీ అయి ఉండి హిందు దేవాలయంకు స్లాబ్ సిమెంట్ బస్తాలు ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయం అని,కొండాపూర్ డివిజన్ లో ప్రజలకు చేస్తున్న సహాయ సహకారాలు గర్వించతగ్గా విషయం అని,మునుముందు కొండాపూర్ డివిజన్ ప్రజలకు అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంతోష్, బల్ రాజ్,గౌస్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# నూతనంగా నాగారం మండలంలో ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించిన

**- మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్**



నాగారం డిసెంబర్ 13. నిజం చెపుతాంమొదటివిడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన నాగారం మండల కేంద్రం లో శ్రీ గుంటకండ్ల రామచంద్రారెడ్డి,( సర్పంచ్ ) నాగారం మండలం నరసింహులగూడెం గ్రామంలో నూతన సర్పంచ్(తరాల కవిత ఆంజనేయులు)లను, వర్ధమానుకోట వార్డు సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ పుష్పగుచు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాగారం మండలం పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, రాంరెడ్డి, %దీ=వా% నాగారం మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్, తరాల ఆంజనేయులు , చేన్నబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ వడ్డే పరశురాం, చిత్తలూరి యాదగిరి,రాజు, సోమనీ, లింగమల్లు,ఈరేటి స్వామి ,ఎల్లయ్య, శ్రీశైలం, వినయ్ ,బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు





**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**- ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం డిసెంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జిల్లాలో రెండవ విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 766 పోలింగ్ స్థానాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1392 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-878, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-179,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-285,క్మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-50 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# టిఆర్ఎస్(డి) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం డిసెంబర్ 28వ తేదీన హైదరాబాదులో

**- టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ-**



భద్రాచలం డిసెంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ ( డి) రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని హైదరాబాదులోని నేరేడ్మెట్ లో ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 28వ తేదీన నిర్వహించబోతున్నాం,టిఆర్ఎస్ (డి) రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు కమిటీలు వేసుకొని రాగలరని కోరుచున్నాను.టిఆర్ఎస్ (డి ) పార్టీలో చేరికలు చేయాలని, స్థానిక సమస్యలపై ప్రెస్ మీట్ పెట్టాలని, స్థానిక సమస్యలపై ధర్నా చేయాలని తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు,టిఆర్ఎస్ (డి) పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఇస్తామని, ఉన్నత పదవులు ఇస్తామని, పార్టీ అన్ని రకాలుగా కష్టపడే వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు,టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర నాయకులు డిసెంబర్ 27వ తేదీన హైదరాబాద్ మీటింగ్ కు వచ్చేటప్పుడు సమగ్ర నివేదికను రూపొందించి తీసుకొని రాగలరని కోరుచున్నాము. పనిచేయునివారు రావలసిన అవసరం లేదు. వారిని రాష్ట్ర కమిటీ లోకి తీసుకుంటాము అని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ అధ్యక్షురాలు తెల్లం రాణి, పాల్వంచ డివిజన్ ఉపాధ్యక్షురాలు పాల సృజన, కీర్తన తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రజల తీర్పుతో కాంగ్రెస్ గెలుపు





**- ప్రజాభవన్‌లో సర్పంచుల భేటీ**
**- సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 13 నిజం చెపుతాం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, కరకగూడెం మండలాల ప్రజల విశ్వాసాన్ని చూరగొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా ఘన విజయం సాధించిన అభ్యర్థులు మణుగూరు ప్రజాభవన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజల తీర్పుతో విజయం సాధించిన సర్పంచులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హ ృదయపూర్వకంగా అభినందించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను సమగ్రంగా గుర్తించి, అభివ ృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన సూచించారు.గ్రామాల అభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తే గ్రామాలు అభివ ృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ భేటీ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల తీర్పుతో సాధించిన ఈ విజయం గ్రామ పాలనకు కొత్త దిశను చూపుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్ష....





డిసెంబర్ 13 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లాలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలియజేశారు. ఉదయం 11:30 నుండి పగలు 1. 30 వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 1552 మంది విద్యార్థులకు గాను 1278 మంది విద్యార్థులు హాజరుకాగా 274 మంది విద్యార్థులు గైరాజరయ్యారని , హాజరు శాతం 82.3% గా కలదని వెల్లడించారు. నిర్మల్ పట్టణంలో సెయింట్ థామస్ ,వాసవి, విజయ హై స్కూల్ పాఠశాలల్లో, బైంసా పట్టణంలో ఆల్ ఫోర్స్, వేదం, వాసవి పాఠశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు. పరీక్ష పకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష నిర్వహణను కాగజ్ నగర్ నవోదయ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు సెంటర్ లేవల్ అబ్జర్వర్ లు గా వ్యవహరించరని తెలిపారు .నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించినట్లు తెలిపారు.

# ఎలక్షన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



నేరడిగొండ డిసెంబర్ 13(నిజం న్యూస్, రిపోర్టర్ ): అదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో ఈరోజు సాయంత్రం ఇచ్చోడ సిఐ రమేష్ మరియు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ గ్రామంలో మీటింగ్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు యువకులు ఎవరూ కూడా ఎలక్షన్లలో అల్లర్లు స ృష్టించకూడదని ఎవరైనా అల్లర్లు స ృష్టించినచో వారిపై చట్టపరమైన కేసులు చేయబడును అని తెలియజేశారు. ఎలక్షన్ 17/12/2025 రోజు ఉన్నందున సర్పంచ్ పోటీదారులు మరియు వార్డు సభ్యులకు తేదీ15/12/2025 రోజు సాయంత్రం వరకు మాత్రమే తమ యొక్క ప్రచారాన్ని ముగించాలని ఎవరైనా మరుసటి రోజు ప్రచారం నిర్వహించినచో వారిపై కూడా కేసులు నమోదు చేయబడును అని తెలియజేశారు. ఎలక్షన్ జరుగుతున్న సమయంలో ఎవరూ కూడా గుంపులు గుంపులుగా ఉండరాదని ఓటు వేయడానికి వెళుతున్న ఓటర్ ని ఎవరు కూడా ఇబ్బందులకు గురి చేయకూడదని తెలియజేశారు. ఇందులో గ్రామ యువకులు పెద్దలు చిన్నలు ఉన్నారు.

# 11వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మాదాడి రాజేష్ - ఘన విజయం



– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, డిసెంబర్ 13 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు మరోసారి స్పష్టమైన మద్దతు తెలిపారు. సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 11వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాదాడి రాజేష్ ఘన విజయం సాధించారు. ప్రజా సంక్షేమం, అభివ ృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఓటర్లు మద్దతుగా నిలుస్తూ ఈ విజయాన్ని అందించినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రచార కాలంలో ఇంటింటి ప్రచారం, ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లిన మాదాడి రాజేష్‌కు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. విజయం అనంతరం మాదాడి రాజేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటుతో ఆశీర్వదించిన 11వ వార్డు ప్రజలకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. “వార్డు అభివ ృద్ధే నా ప్రధాన లక్ష్యం. మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి క ృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.ఈ విజయంతో సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరియగా, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు మాదాడి రాజేష్‌ను ఘనంగా అభినందించారు.

# హైదరాబాద్ చేరుకున్న మెస్సీ..

ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. మెస్సీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నగరానికి విచ్చేశాడు. మరికాసేపట్లో రోడ్డు మార్గం ద్వారా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకోనున్నాడు. ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, మెస్సీతో ‘మీట్ అండ్ గ్రీట్’ సెషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెస్సీని కలిసేందుకు 100 మందికి అవకాశం కల్పించారు. వారికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను జారీ చేశారు.మెస్సీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసులు విస్త ృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కోల్‌కతాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియం నుంచి మెస్సీ త్వరగా వెళ్లిపోవడంపై ఆగ్రహించిన అభిమానులు కుర్చీలు, నీళ్ల బాటిళ్లు విసిరి నిరసన తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు.ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనున్న ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో 3 వేల మంది పోలీసులతో పటిష‘ భద్రత ఏర్పాట్లు చేశారు. మ్యాచ్ టిక్కెట్ ఉన్నవారిని మాత్రమే స్టేడియంలోనికి అనుమతించనున్నారు. వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రదేశాలలో ఏర్పాట్లు చేశారు. ఉప్పల్ స్టేడియం, దాని పరిసర ప్రాంతాలను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లను డీజీపీ శివధర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.

# రాబోయే రోజుల్లో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యం

**- మారబోయిన రవి యాదవ్.**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ని చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి,మల్లా రెడ్డి, మాధాపూర్ డివిజన్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ,కొండాపూర్ డివిజన్ నాయకుడు అల్లావుద్దీన్ , సంగారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మాన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ మరియు కార్పొరేటర్ స్థాయి ప్రస్తుత పరిస్థితులు, పార్టీ బలోపేతం, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లోఐక్యంగా పనిచేయాల్సిన కార్యాచరణపై విస్త ృతంగా చర్చించారు. రాబోయే రోజుల్లో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూబీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలనినిర యం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో క ృష సాగర్, చారి, సంతోష్, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఇతర కార్యకతలు పాల్గొన్నారు.

# జియాగూడ శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో ధనుర్మాస ఉత్సవాలు...

**- నెల రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలు...**
**- ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి పర్వం...**



గండిపేట్, డిసెంబర్ 13 (నిజం చెపుతాం): జియాగూడ శ్రీ రంగనాథ స్వామి టెంపుల్ లో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాలు నెల రోజులపాటు కొనసాగుతాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శ ృంగారం తిరువేంగళ చార్యులు ఎస్టీ చారి, అర్చకులు శ ృంగారం శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకొని, రెండు గంటలకు మూలవిరాట్ అభిషేకం తో పాటు వస్త్రాలంకరణ, తోమల సేవ, తిరుప్పావై సేవా కాలం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాల భోగ నివేదనం, మంగళ శాసనం అనంతరం ఉదయం ఐదు గంటలకు వైకుంఠ ద్వార దర్శనం, భక్తులకు గరుడ వాహన సేవ దర్శనం ఉంటుందని తెలిపారు. వచ్చే నెల సంక్రాంతి పండుగ పురస్కరించుకొని 14వ తేదీన ఉదయం శ్రీ గోదా శ్రీ రంగనాథ స్వామి వారి అభిషేకంతో పాటు రాత్రి శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు ఉంటాయని తెలిపారు. వచ్చే నెల 14న శ్రీ రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని వచ్చే నెల 16వ తేదీ వరకు ఈ ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కార్యక్రమాలు కొనసాగుతాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. 30 రోజులపాటు ఉదయం 5 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు స్వామివారి కి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని తెలిపారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీన సుమారు లక్ష మంది పైనే భక్తులు శ్రీ వైకుంఠనాథుని దర్శించుకుంటారని తెలిపారు. అందుకోసం ఏర్పాట్లు ఇప్పటినుంచి కొనసాగుతున్నాయని చెప్పారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం..

**- బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారు**
**- మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు**
**- రెండు,మూడు విడతల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాం**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూగ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకుంది.హామీలు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారు..ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందు వుంటుంది.హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు తెలుసు.కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం సీఎం, డిప్యూటీ సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు..ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడట్లేదు.700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు..అరవై మంది గురుకులాల్లో చదివే విద్యార్థులు మ ృతి చెందారు.చేనేత కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ.ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారు..రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయట్లేదు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా రైతు సమితి మాజీఅధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మణిగిల్ల సర్పంచ్ పీఠం బిఆర్ఎస్ కైవాసం



**- మణిగిల్ల సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ విజయం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం మణిగిల్ల గ్రామంలో సర్పంచ్ పీఠం బిఆర్ఎస్ కైవాసం చేసుకుంది.మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన శ్రీనివాస్ గౌడ్ తన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.శివ యాదవ్ పై 16ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు.ఉత్కంఠగా జరిగిన ఈ పోరులో శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించిన మళ్ళీ రికౌటింగ్ చేసిన విజయం సాధించడంతో బిఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో సంబరాలు చేసుకున్నారు.పెద్ద మందడి మండలంలోని మణిగిల్ల గ్రామంపైనే అందరి ద ృష్టి ఉండటం, మన జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బస శ్రీనివాస్ గౌడ్ ఓడించడానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీమాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు , ప్రముఖ జిల్లా నాయకులు,బిసి జేఏసీ నాయకులు ,, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు,, ఎమ్మెల్యేలు,ఇలా ఎంతోమంది కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి. పలుస శ్రీనివాస్ గౌడ్ నీ ఓడించడానికి ఎంతో ప్రయత్నం చేసిన వారి ప్రయత్నాలు బెడిసి కొట్టినాయి ఈ పోరులో శ్రీనివాస్ గౌడ్ దే పై చేయి 16 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందడం చర్చనీయంశంగా మారింది.ఈ విజయం దక్కడం వారి క ృషికి నిదర్శనమని పలువురు గ్రామ ప్రజలు, మేధావులు చర్చించుకుంటున్నారు.



# చీర్కపల్లి గ్రామ సర్పంచ్ పగడాల రవిని సన్మానించిన ఎమ్మెల్యే





**- టిఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమై పోయాయి**

**- నేడు టిఆర్ఎస్ నాయకులు నీతులు వల్లించడం సిగ్గుచేటు**

**- చీర్కపల్లి గ్రామ సర్పంచ్ పగడాల రవి**

**- స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గ్రామాలన్ని నిర్వీర్యం అయిపోయాయని, ఎందరో సర్పంచులు అప్పుల బాధలు తాలలేక ఆత్మహత్యలు చేసుకున్న ఉద్దాంతాలు ఎన్నో ఉన్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి పట్టణంలోని తన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అభివ ృద్ధి పేరా అధినాయకులు అందిన కాడికి దోచుకొని గ్రామస్థాయిలోని సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ప్రభుత్వ పరమైన ఇబ్బందులను తట్టుకోలేక చేసిన అప్పులు తీర్చుకోలేక ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు.సర్పంచుల ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమైన నాయకులు నేడు నిస్సిగ్గుగా గ్రామాల అభివ ృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. పదేళ్లు నియోజకవర్గ అభివ ృద్ధికి పాటుపడితే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు,ఉప సర్పంచ్ పరుశరాములు, చీర్కపల్లి పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెండవ విడత ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు



**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (నిజం చెపుతాం)జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి,సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి ఘటనలు తావులేకుండా నిష్పక్షపాతంగా జరగడంలో పోలీసు అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రశంసిస్తూ. అదేవిధంగా రెండో విడత ఎన్నికల్లో కూడా విధులు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. రెండవ విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు గురువారం రోజు వనపర్తి జిల్లాలో వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, మదనపూర్, అమరచింత మండలాలలో మొత్తం 94 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 1150 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్. తెలిపారు.ఈ సందరరేగా మాట్లాడుతూ...రెండోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయసూర్తితో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎన్నికల భద్రత, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్, ఫలితాలు వెల్లడి వరకు విధి నిర్వహణ అనేది సమష్టి బాధ్యతని, ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర యాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని,సోషల్ మీడియాపై జిల్లా పోలీసుశాఖ నిశిత పరిశీలన ఉన్నది, ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. యువత ఆదర్శంగా ఉండాలని ఎస్పీ గారు కోరారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు,డీజే లకు అనుమతి లేదని ఎస్పీ అన్నారు

# కాచారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**-సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డ**



యాదగిరిగుట్ట, డిసెంబర్ 13(నిజంచెపుతాం) మండలంలోని కాచారం గ్రామం సర్పంచ్‌గా కొండం ఉపేందర్ రెడ్డి గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి ఎడ్ల రామిరెడ్డి పై 117 ఓట్ల మెజార్టీతో ఘన విజయాన్ని సాధించారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిన తర్వాత వెలువడిన ఫలితాల్లో ప్రత్యర్థిపై ఆధిక్యంలో నిలిచి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు.ఈ సందరరేగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల భారీ ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో, బ్యాండు మేళలతో సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈ బాధ్యత దక్కిందన్నారు. కాచారం గ్రామ అభివ ృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తారని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతానన్నారు,తాగునీరు,సీసీ రోడ్లు,శానిటేషన్, పేద కుటుంబాల సంక్షేమం, డ్రైనేజీ సమస్యలు, ప్రతీ రంగంలో మెరుగులు తీసుకొస్తాని, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని అయన హామీ ఇచ్చారు.

# లింగరాజుపల్లి స్థానిక ఎన్నికల్లో యెర్ర సోమిరెడ్డి విజయ తాండవం

**- 107 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా గెలుపు**

**- లింగరాజుపల్లి గడ్డపై ఎగిరిన గులాబీ జెండా**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 13 (నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యెర్ర సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యెర్ర లింగారెడ్డి పై 107 ఓట్ల మెజార్టీతో యెర్ర సోమిరెడ్డి ఘన విజయం సాధించారు. వారు మాట్లాడుతూ ఓట్లు వేసిన లింగరాజుపల్లి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో నా గెలుపుకై క ృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల మధ్య,రోడ్ల నిర్మాణం,పాఠశాల స్థాపన మౌలిక వసతులు విద్య, ఆరోగ్యం ఆసుపత్రి పి హెచ్ సి,వ్యవసాయ రంగానికి క ృషి త్రాగునీటి సమస్య లేకుండా,గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# రూ.10 లక్షలు ఖర్చు పెట్టినా ఓటమి..

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాని గ్రామంలో ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ఎన్నికల్లో ఓటు వేయడానికి డబ్బు, మద్యం పంపిణీ చేయడం తెలిసిందే. అయితే, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఒక అభ్యర్థి, ఎన్నికల ముందు గ్రామస్థులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేసుకున్నాడు. ఔరవానికి చెందిన కల్లూరి బాలరాజు అనే వ్యక్తి బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశాడు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జక్కల పరమేశ్ కూడా బరిలో నిలిచాడు.రెండు రోజుల క్రితం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పరమేశ్, బాలరాజుపై 450 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో బాలరాజు దాదాపు రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు సమాచారం.

# ఆత్మకూర్ సర్పంచ్ గా గెలుపొందిన బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ని సన్మాంచిన కేహెచ్ఆర్




ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 13 (నిజం చెపుతాం) గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు ఎం గ్రామ బీజేపీ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ 148 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కి ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ కి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా తెలిపిన బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కాశీనాథ్ కి కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించిన ఆత్మకూరు మండల ప్రజలకు బిఆర్ఎస్ బీజేపీ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.గ్రామాన్ని అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్ గడ్డం సతీష్ మాజీ ఎంపీటీసీలు సభ్యులు పల్లెర్ల సత్యనారాయణ కవిత ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ గానగాని మాధవి మల్లేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం దశరథ అజిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా.. డొంకెనగణేష్ గౌడ్



యాదగిరిగుట్ట, డిసెంబర్13(నిజంచెపుతాం) మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో రెండో వార్డు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ మద్దతు పోటీ చేసిన డొంకెన గణేష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో రెండో వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని, తన అన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత డొంకెన వెంకటేష్ గౌడ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ, ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించినందుకు రెండో వార్డు పరిధి ఓటర్లకు క ృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన కుర్రారం మాజీ సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి



రాజాపేట,డిసెంబర్10(నిజంచెపుతాం) మండలంలోని కుర్రారం బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ జూకంటి మమత బాలస్వామి శనివారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజపేట లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు ఇటీవలే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మేడి శ్రీను,ఎర్రగుంట ప్రభాకర్,రాపాక మౌనిక క ృష , బీఆర్ఎస్ నాయకులు చిట్యాల బిక్షపతి,పల్లపు వెంకట్ నర్సయ్య, బాల్ద శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా బాలస్వామి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుర్రారం చెరువు మరియు గ్రామ అభివ ృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివ ృద్ధిపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరానని,ఎమ్మెల్యే ఐలయ్య సూచనల మేరకు గ్రామంలో పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నీల నర్సయ్య,బూత్కూర్ నరసింహారెడ్డి,మిల్క్ సొసైటీ చైర్మన్ పెంటపర్తి రాజిరెడ్డి, ఎర్రగుంట సునీల్, మాజీ సర్పంచ్ బాల్ద చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి,అనిల్, దామోదర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు నంద నరేష్,జూకంటి మధు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**-రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపు**




భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 13 (నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రెండో విడత స్థానిక ఎన్నికలు భూదాన్ పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి, వలిగొండ, రామన్నపేట మండలాల్లోని సంబధించి గ్రామపంచాయతీలో 14న ఎన్నికలు జరగనున్నాయి. రానున్న సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివ ృద్ధి బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, తమ అభ్యర్థులు గెలిస్తేనే ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా గ్రామాలకు చేరుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె.సి.ఆర్. గారి నేత ృత్వంలో గ్రామాలు ఎంతో అభివ ృద్ధి చెందాయి. మిషన్ భగీరథ, రైతుబంధు వంటి పథకాలు గ్రామాల్లో ప్రజల జీవితాలను మార్చాయి. ఈ అభివ ృద్ధి కొనసాగాలంటే, స్థానిక సర్పంచ్ స్థాయిలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం చాలా అవసరం. గ్రామ పాలనలో రాజకీయ అనుభవం ఉన్న, ప్రజలకు అందుబాటులో ఉండే మా అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరుతున్నాను" అని ప్రజలను ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వ పథకాలు నిరాటంకంగా అమలు అవుతాయి. పార్టీ నాయకత్వం ద ృష్టి గ్రామ స్వరాజ్యంపైనే ఉందని, స్థానిక సంస్థల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు..

# సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను



**- మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్,కోతులారం సర్పంచ్ జాల జంగయ్య**

కోతులారం,డిసెంబర్13,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సిపిఐ,బలపరిచిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి లను మర్యాదపూర్వకంగా కలిసి షాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి సంపూర మద్దతును తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్,కోతులారం గ్రామ సర్పంచ్ జాల జంగయ్య(జగన్).ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకై ఆపద సమయంలో అత్యవసర అంబులెన్స్ సేవలను,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,అమ్మ సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ,గ్రామంలోని యువకులకు క్రీడోత్సవాలు నిర్వహిస్తూ,గ్రామ ప్రజలకు అన్ని వేళలు అందుబాటులో ఉంటున్న ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ల ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందరరేగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.



# అనపర్తిలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ - ఆటల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

అనపర్తి డిసెంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి:చదువుతో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రావు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ క్రీడా పోటీల్లో అనపర్తి పరిసర ప్రాంతాల నారాయణ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కబడ్డీ,కో-కో,రన్నింగ్ రేస్, వాలీబాల్,డాడ్జ్ బాల్ వంటి విభాగాల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బంగారు,వెండి మెడల్స్‌తో పాటు మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్



నీరజ, ప్రిన్సిపాల్స్ శైలజ,సునీత,శేషుబాబు, ఏవో ఆనంద్ కుమార్, వినయ్, కోఆర్డినేటర్లు గోపినాయుడు,హరిత, మాధురి,ఏడీస్,వైస్ ప్రిన్సిపాల్స్, పీఈటీలు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# కాకినాడ నగర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన

**- కాకినాడ నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**

**- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు.**

కాకినాడ, డిసెంబర్ 13 (నిజం ప్రతినిధి):కాకినాడ నగర అభివ ృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, కాకినాడ నగర ప్రముఖుల సలహాలు సూచనలతో రాబోయే కాలంలో కాకినాడ నగరాన్ని మరింత అభివ ృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శనివారము స్థానిక సరోవర్ పోర్టుకో హెూటల్ నందు నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకున్నారుఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్యారడైజ్ సిటీగా పిలవబడే కాకినాడ నగరాన్ని రాబోయే కాలంలో మరింత అభివ ృద్ధి పరచడం జరుగుతుందని, కాకినాడ నగర అభివ ృద్ధిలో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గాలు భాగస్వామ్యమై సహకరించాలని, పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్ మరియు డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నగర ప్రముఖులు మాజీ పార్లమెంట్




సభ్యులు చిట్టూరి రవీంద్ర, కాకినాడ సిపోర్ట్స్ సీఈవో మురళీధరన్, గట్టి సత్యనారాయణ, వై డి రామారావు, గ్రంధి నారాయణరావు, తదితరులు కాకినాడ నగర అభివ ృద్ధి ప్రాణాలకులపై వారి సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ, డాక్టర్ వడ్రేవు రవి, డాక్టర్ ఆనంద్, బాదం సుందర్రావు, గాదం మహేష్, ఇంజనీర్ రాజశేఖర్, చోడే అనిల్, నెక్కంటి శ్రీనివాస్, మల్లిపూడి వీరు, జవహర్ అలీ, బచ్చు శేఖర్, వక్కలంక రామక ృష , చిట్ల కిరణ్, లోటస్ సత్యకుమార్, జి .మూర్తి, ఎస్ వి ఎం చంద్రశేఖర్, బచ్చు శేఖర్, హెల్త్ ఆఫీసర్ ప ృధ్వి చరణ్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు చేసైనా మెడికల్ కళాశాలలను నిర్మించండి

**- పి పి పి విధానం రద్దు చేసే వరకు పోరాటం ఆగదు..**

**- ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు వైద్య విద్యను దూరం చేయొద్దు.**

**- అఖిల పక్ష , ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం**

కాకినాడ, డిసెంబర్ 13 (నిజం ప్రతినిధి): ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను పి పి పి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వరి క ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. సీపీఐ, సీపీఎం , కాంగ్రెస్ వైఎస్ ఆర్ సి పి, ఆమాద్మీ పార్టీ, బీఎస్పీ , జై బీమ్ పార్టీ, 19 ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ రౌండ్ టేబుల్ సమావేసం లో ముందుగా కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు , మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని ఖూనీ చెయ్యొద్దని, ఎస్సీ ఎస్టీ బీసీలకు వైద్య విద్యను దూరం చేయొద్దని, వైద్య రంగాన్ని %ఖ్రా% పేరుతో ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.గత ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మెడికల్ కాలేజీలు నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని, మెడికల్ కాలేజీకి ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించిందని మెడికల్ కాలేజీ లన్ని ప్రభుత్వంలోనే కొనసాగించిందని కానీ నేడు అధికార%శీ% లోకి వచ్చిన కూటమి కూటమి ప్రభుత్వం 17 మెడికల్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్వహించక పోతే రాజీనామాలు చేసి గద్దె దిగాలని ఆయన అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తులు ప్రజల ఆస్తులను ప్రైవేటీపరం చేస్తే ప్రజల అగ్రహానికి తట్టుకోలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కుటుంబాలు తమ ఆదాయంలో అత్యధిక భాగాన్ని నాణ్యమైన విద్య వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం పార్టీ ప్రయోజనాల కొరకు కు అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందిఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కిర్ల క ృష రావు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చొల్లంగి వేణుగోపాల్, 93 కులాల ఐక్యవేదిక నాయకులు మాదిరెడ్డి గణేష్ బాబు, గాంధీనగర్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు పరస సురేష్ కుమార్, మాజీ మేయర్ ఎస్ ఎస్ శివ ప్రసన్న సాగర్, కుడా మాజీ చైర్ పర్సన్ చంద్రకళ దీప్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి రవికుమార్, ఐ ఎన్ టి యు సి ఆంధ్ర అండ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బొబ్బిలి శ్రీనివాసరావు, గాంధీ, కాకినాడ జిల్లా మార్క్సిస్ట్ మేధవులు చింతపల్లి సుబ్బారావు, పెద్దింశెట్టి రామక ృష , సిఐటియు జిల్లా నాయకులు పలివేల వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకా రామక ృష , రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోనాడ బిట్టు, ఏఐవైఎఫ్ నగర కన్వీనర్ నాని, జి జి హ్ చ్ రామయ్య, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ .భవాని, గ్రంథాలయం జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి. సత్యనారాయణ, ప్రముఖ రొయ్యల వ్యాపారి కోమ్మర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# కోరమండల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

కాకినాడ, డిసెంబర్ 13 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ మానవత్వం అంటే తోటి వారి కష్టాలను తన కష్టాలుగా వారికి సహాయ సహకారాలు అందించడం అన్నారు. ఆ దిశగా ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందజేయడమే తమ కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం లక్ష్యమన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి వారికి సహాయపడే వేదికగా కోరమా%శీ% డల్




సంక్షేమ సంఘం సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి శ్రీదేవి , సభ్యులు లక్ష్మీ స ృజన, మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ సువర రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు సామాజిక దురాచారం

**-జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ .వెంకట్రావు.**

కాకినాడ, డిసెంబర్ 13 (నిజం ప్రతినిధి): చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలకు చిన్న వయసులో వివాహం చేయడం వలన వారు శారీరకంగా, మానసికంగా బలహీనులు అవుతున్నందున చిన్న వయసులో వివాహం చేయరాదని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ .వెంకట్రావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి ,జీవితానికి ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ఎదిగి ఎదగని శరీరం, అవగాహన లేమి, పరిపక్వత లేని మనసు, అమ్మపై ఆధారపడే వయసులో అమ్మగా మారుతున్నారని అన్నారు. బాల్య వివాహ రహిత దేశంగా మారడానికి గాను ఈనెల 27 నుండి మార్చి 8 వరకు వంద రోజులు కార్యక్రమంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తొలిదశగా పాఠశాలలు, కళాశాలలు రెండో దశగా వివిధ కూడలి లలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మూడో దశగా మసీదులు, చర్చిలు, హిందూ దేవాలయాల్లో బాల్యవివాహాలు చేయరాదని



అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు కూడా చిన్న వయసులోనే ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. 18 ఏళ్లలోపు బాలికలు , 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ సువర రాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఉత్సాహంగా విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం ముచ్చిమిల్లిలో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు శనివారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా మదర్స్ పలు పోటీలలో ఉ త్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ... నిత్యం బిజీగా ఉండే మదర్స్ కి ఆటవిడుపుగా ప్రతీ సంవత్సరం ఈ విధంగా గేమ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని రమాదేవి పేర్కొన్నారు.అనంతరం మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... విద్యార్థుల తల్లులకు



గేమ్స్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రాణాపాయ వేళ ప్రాణదాతలుగా మారిన 108 సిబ్బంది మార్గమధ్యంలోనే ప్రసవం.. ఈ ఎం టి నవీన్ సాహసం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 13(నిజం న్యూస్)108 అంబులెన్సు సిబ్బంది సమయసూర్తీ, నైపుణ్యంతో వ్యవహరించడంతో అంబులెన్సులోనే విజయవంతంగా ప్రసవం జరిగి తల్లి%--%బిడ్డ క్షేమంగా బయటపడ్డారు. గూడూరు మండలం ధమరావంచ గ్రామానికి చెందిన ఎ. దివ్య (24), భర్త శ్రవణ్ కుమార్‌కు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులోనే పురుష శిశు వు జన్మించాడు.ప్రసవ నొప్పులు తీవ్రంగా ఉండటంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్సు సిబ్బంది, తల్లిని సమీప ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవం జరిగింది. ఈ కీలక సమయంలో ఈ ఎం టి నవీన్ పూర్తి నైపుణ్యంతో, ధైర్యంగా వ్యవహరించి అంబులెన్సులోనే సురక్షితంగా ప్రసవం



చేయించారు.పుట్టిన వెంటనే శిశువు ఏడుపు వినిపించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శిశువును వెంటనే వెచ్చగా ఉంచి, పొడిగా సంరక్షించారు. వైద్య పరీక్షల్లో శిశువుకు అపగర్ స్కోర్ 10/10 రావడం విశేషం. తల్లి, శిశువు ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.ఈ ఘటనలో ఈఆర్సీపీ డాక్టర్ మణీష్ నిరంతరం మార్గనిర్దేశం అందించగా, అంబులెన్సు పైలట్ సతీష్ వేగంగా, సురక్షితంగా వాహనం నడిపి కీలక పాత్ర పోషించారు. సిబ్బంది సమన్వయంతో చేసిన ఈ సేవలు ప్రజల్లో విస్త ృత ప్రశంసలు పొందుతున్నాయి.ప్రాణాపాయం పొంచి ఉన్న వేళ అంబులెన్సులోనే ప్రసవం చేయించి తల్లి%--%బిడ్డ ప్రాణాలను కాపాడిన ఎమ్రి 108 సిబ్బంది సేవలు ప్రశంసనీయమని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కొనియాడుతున్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సందర్శన





రామగుండం డిసెంబర్ 13,( నిజం న్యూస్) పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు బసంత్ నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించారు.ఈ సందర్శనలో సిమెంట్ తయారీ ప్రక్రియ మొత్తం-మొదటి దశ నుంచి చివరి దశ వరకు,ఎలా జరుగుతుందో విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సిమెంటు తయారీలో ఉపయోగించే ముడి సరుకులు ఏమిటి,అవి ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు,దశల వారీగా ఏ విధమైన ప్రాసెస్ జరుగుతుందో అన్నీ కూడా ప్రాక్టికల్‌గా పరిశీలించారు.ఫ్యాక్టరీలోని, ఉద్యోగులు ప్రతి దశను విద్యార్థులకు శ్రద్ధగా, అర్థమయ్యే విధంగా వివరించారు.ఉ త్పత్తి ప్రతి దశను ప్రాక్టికల్‌గా చూపించడంతో పాటు, వివిధ తయారీ ప్రక్రియలకు సంబంధించిన నమూనాలను కూడా వారికి పరిచయం చేశారు.ఫ్యాక్టరీ సందర్శన సమయంలో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన సేఫ్టీ నియమాలను స్పష్టంగా వివరించి, సేఫ్టీ కిట్‌ను తప్పనిసరిగా ధరింపజేశారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ప్రశ్నలు అడుగుతూ,ప్రతి విషయాన్ని ఆసక్తిగా తెలుసుకున్నారు.ఈ సందర్శన ద్వారా.. సిమెంటు తయారీ విధానం,దానికి అవసరమైన ముడి సరుకులు వంటి అనేక విషయాలపై వారు



మంచి పరిజ్ఞానాన్ని సంపాదించారు.ఈ కార్యక్రమంలో..గాయత్రి విద్యానికేతన్ వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక మేడం, సైన్స్ టీచర్ సదయ్య సార్ మరియు పీటీ మేడం మంజుల విద్యార్థుల వెంట ఉన్నారు. ఇలాంటి విలువైన విద్యా కార్యక్రమానికి అవకాశం కల్పించినందుకు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ సార్ కి, విద్యార్థులు క ృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా, ఇలాంటి మరిన్ని విద్యా సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు కోరుకున్నారు.మరియు విద్యార్థులు అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గోవిందరావుపేట మండలంలో కాంగ్రెస్ విజయకేతనం



గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 13 ( నిజం చెపూతాం)18 గ్రామ పంచాయతీల్లో 15 కాంగ్రెస్, కైవసంతొలి విడత సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనఎన్నికలవేళ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాంగోవిందరావుపేట మండలంలో ఇటీవల జరిగిన తొలి విడత సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మండలంలోని మొత్తం 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, వాటిలో 15 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, మిగిలిన 3 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా విజయం సాధించారు. అయినప్పటికీ మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఎన్నికల్లో చల్వాయి, కోటగడ్డ, రాఘవపట్నం, కర్లపల్లి, ముత్తాపూర్ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థుల చేతికి వచ్చాయి. మిగిలిన 13 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగగా, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపి 10 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, 3 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ముఖ్యంగా మండలంలోని అతిపెద్ద గ్రామ పంచాయతీలు అయిన చల్వాయి, గోవిందరావుపేట, పసర గ్రామాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరడం విశేషం. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటక ృష హాజరై మాట్లాడారు. తొలి విడత సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించిందని, ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచారని తెలిపారు. పార్టీకి మద్దతుగా నిలిచిన మండల ప్రజలందరికీ ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్థాయి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతామని, ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివ ృద్ధి సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఆశీర్వాదంతో, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అండతో గోవిందరావుపేట మండలాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అలాగే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ప్రజలు అఖండ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి





**- ఏ చిన్న నిర్లక్ష్యం కూడా ఉండకూడదు..**
**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

రామగుండం డిసెంబర్ 13, (నిజం న్యూస్)ధర్మారం మండలంలో జరగబోయే రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలని సూచించారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉ ండి,పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు,పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు స ృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు,ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు.ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి తెలియజేశారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశం లో..పెద్దపల్లి ఏసీపీ జి. క ృష ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్,ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి






**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 13: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల మండలాల్లో 82728 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వ ృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం - ఎస్పీ శబరీష్..



మహబూబాబాద్, 13,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)రేపు జిల్లాలో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.రెండవ విడత పంచాయతీ ఎన్నికల కోసం 5 డిఎస్పీలు, 17 సీఐలు, 50 ఎస్.ఐలు మొత్తం 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారుప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మొహరించయని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ ంగా పర్యవేక్షించేలా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి, పరిస్థితిని బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

# ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయసూర్తీతో.. అప్రమత్తంగా ఉండాలి



**- పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి**

రామగుండం డిసెంబర్ 13, (నిజం న్యూస్)రెండోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయసూర్తీతో అప్రమత్తంగా వ్యవహరించాలనిపెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,అంతర్గం మండలంలో ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులపై అంతర్గంలోని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డీసీపీ మాట్లాడుతూ...ఎన్నికల భద్రత,పోలింగ్ ప్రక్రియ,కౌంటింగ్,ఫలితాలు వెల్లడి వరకు విధి నిర్వహణ అనేది సమష్టి బాధ్యతని,ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా,నిబంధనలను ఉ ల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు,ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని,వ్యక్తిగతంగా నిర యాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమం లో.. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ. ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్ లు,ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి




**- ఆకుల వెంకటేష్. మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి....**

జడ్చర్ల డిసెంబర్ 13, (నిజం చెపుతాం) శనివారం మున్సిపల్ బాదేపల్లి కార్యాలయం ఆవరణలో మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశం ఇందిరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మున్సిపల్ కార్యదర్శి ఆకుల వెంకటేష్, పాల్గొని మాట్లాడుతూ సిఐటియు 18 వ జాతీయ మహాసభలుఈ నెల 31నుండి 04 జనవరి 2026వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా ఆ యొక్క కమిటీ పిలుపుమేరకు ప్రతి కార్మికుని ఇంటి మీద 15 తారీకు నుండి మహాసభలో పూర్తయి వరకు కార్మికుని ఇంటి పైన జెండా ఎగురవేసి సంఘీభావంగా మద్దతు ప్రకటించాలని తెలిపినారు,అలాగే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ లు గా చట్టం చేసి నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టదాయకంగా ఉన్నాయని ప్రస్తుతం ఎనిమిది గంటల పని దినము అమలు అవుతున్న సందర్భంలో మళ్లీ 12 గంటల పని విధానానికి పునుకుంటుందని, సంఘం పెట్టుకునే హక్కు, కార్మికులు సమ్మె చేసే హక్కు, వేతనంఅడిగే హక్కు, కనీస వేతనాల హక్కు ఇలా హక్కులని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఈ యొక్క లేబర్ కోడ్స్ ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు యాదయ్య, స్వరూప, ఎస్.అలివేలు మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపాలిటీలో, ఇప్పటివరకు 48 మంది కార్మికులు చనిపోయిన, కార్మికులకు సంబంధించిన ఈపీఎఫ్ రూపాయిలు 2012 నుండి 14 వరకు నేటికీ జమ చేయకుండా అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఇలాంటి చర్యల వలన కార్మికులకు ఈపీఎఫ్ నుండి రావాల్సిన బెనిఫిట్ రావడంలేదని ఎన్నో పర్యాయాలు పై అధికారుల ఫిర్యాదు చేసిన ఇక్కడ ఉన్న కమీషనర్ గాని అధికారులు గానీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానానికి స్వస్తి పలికి కార్మికులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, పోరాడి సాధించుకున్నటువంటి హక్కులను కోల్పోతే కార్మిక వర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున కార్మికుల పక్షాన ఉ వ్వెత్తున ఉప్పెనల ఎగిరి పడతామని హక్కులు కాపాడుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో, భారతి,శ్యామల, కే అలివేల కలమ్మ,యాదమ్మ, తదితరులు పాల్గొన్నార

# బిజెపిని గెలిపించండి గ్రామ అభివృద్ధిని చేపించుకోండి



జడ్చర్ల డిసెంబర్ 13, (నిజం చెపుతాం) చర్లపల్లి గ్రామ సర్పంచ్ గా బీజేపీ బలపరిచిన అభ్యర్థి పెద్దింటి యాదమ్మని గెలిపించాలని చర్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం లో యాదమ్మని గెలిపిస్తే కేంద్రం నిధులతో గ్రామాభివ ృద్ధి కై క ృషి చేస్తుందని గ్రామం లో ఉన్న సమస్యలు ద ృష్టిలో ఉంచుకొని అభివ ృద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి చెప్పడం జరిగింది ఈ ప్రచారం లో బీజేపీ సీనియర్ నాయకులు సామల నర్సిములు వెంకట్ మల్లేష్ పిట్టల నరేష్ జగదీష్ లు గ్రామస్తులతో ప్రచారం చేయడం జరిగింది

# ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



జడ్చర్ల డిసెంబర్ 13, (నిజం చెపుతాం) శనివారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మార్నింగ్ వాక్ లో భాగంగా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో పట్టణ వాసులతో కలిసి మార్నింగ్ వాకింగ్ పాల్గొంటూ పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది.పట్టణంలో 17 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న స్ట్రాము వాటర్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన జనంపల్లి అనిరుద్ రెడ్డి సామాన్య బీద ప్రజల సొంతింటి కల నిజం చేస్తు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల అభివ ృద్ధి పనులను పరిశీలించిన జననేత జనంపల్లి అనిరుధ్ రెడ్డి పట్టణ మొత్తం కలియ తిరుగుతూ పట్టణ ప్రజలను కలుస్తూ వారి సమస్యలను వింటూ సమాధానం చెబుతూ ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీనాజోద్దీన్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి రఘు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిత్యానందం కోనేటి నరసింహులు కౌన్సిలర్లు కుమ్మరి రాజు, రమేష్ మార్కెట్ డైరెక్టర్లు లక్ష్మణ్ కాజాలిముద్దీన్ గుండు వెంకటేష్ , తుంగ రఘు , రాజి వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డి , వెంకటేష్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించండి




**- బీసీ జిల్లా ల అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**

జడ్చర్ల డిసెంబర్ 13, (నిజం చెపుతాం)నేడు జరగనున్న రెండో దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అత్యధిక స్థానాలలో గెలిపించాలని జనరల్ స్థానాలలో మొదటి విడత ఎన్నికల్లో ఏ విధంగా అయితే అత్యధిక స్థానాలు గెలిచారో అదే విధంగా ఈ విడతలో కూడా అత్యధికంగా సర్పంచులుగా గెలిచి బీసీల సత్తా ఏంటో నిరూపించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో కోరారు..అన్ని పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని, భవిష్యత్తులో జరగబోవు ఎంపీటీసీ ,జెడ్పిటిసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చే విధంగా ఈ ఎన్నికల్లో మన బలం నిరూపించుకోవాలని తెలిపారు.బీసీ వాదం ఉన్న వ్యక్తిని, అగ్రవరా ల ప్రోత్సాహం లేకుండా ఉన్న వారిని గెలిపించుకుంటే భవిష్యత్తు బీసీ ఉద్యమంలో రాజకీయంగా ముందుకు పోయేందుకు ఇప్పుడు గెలిచే సర్పంచులకు మంచి అవకాశమన్నారు..తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లందరూ చైతన్యంతో ఆత్మగౌరవ ఉద్యమంగా భావించి మన ఓట్లు మనకే వేసుకుని ఎక్కువ మందిని గెలిపించుకోవాలని శ్రీనివాస్ సాగర్ కోరారు..

# పుచ్చిపోయిన కూరగాయలతో విద్యార్థులకు భోజనం





**- ఎస్సీ హాస్టల్ వార్డెన్ బీరన్నపై చర్యలు తీసుకోవాలి**
**- ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 13(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహంలో పుచ్చిపోయిన కూరగాయలను విద్యార్థులకు వండించి భోజనం అందిస్తున్నారని ఆరోపిస్తూ సంబంధిత వార్డెన్ బీరన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ (%ూ×ఖీణూ%) వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్సీ హాస్టల్‌ను జిల్లా నాయకులు సందర్శించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్, జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్‌లు మాట్లాడుతూ హాస్టల్‌లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. కిచెన్ రూమ్‌ను పరిశీలించగా అక్కడ ఉన్న టమాటాలు, దోసకాయలు, వంకాయలు పూర్తిగా పుచ్చిపోయి పురుగులు పట్టి ఉన్నాయని వెల్లడించారు.తక్కువ ధరకు వస్తున్నాయని కుళ్ళిన కూరగాయలను తీసుకొచ్చి విద్యార్థులకు వండటం అత్యంత నిర్లక్ష్యమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధమైన ఆహారం వల్ల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు, ఫుడ్ పాయిజన్ వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. మంచి భోజనం అందుతుందనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్‌లో చేర్పిస్తే, ఇలాంటి నిర్లక్ష్య వైఖరి అన్యాయమని పేర్కొన్నారు.అదేవిధంగా కిచెన్ రూమ్ పరిశుభ్రత కూడా లోపించినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వార్డెన్ బీరన్నపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాచారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

జడ్చర్ల డిసెంబర్ 13, (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి కావేరి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో పానుగంటి కావేరి ని గెలిపించాలని గ్రామ ప్రజలను ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాలలో ఉన్న పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న దుర్గం నగేష్







**- మార్షల్ దుర్గం నగేష్ విశిష్ట కృషికి అంతర్జాతీయ గుర్తింపు**

రామగుండం డిసెంబర్ 13, (నిజం న్యూస్)చెన్నై,డిసెంబర్ 13: తెలంగాణకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మార్షల్ దుర్గం నగేష్ (నాగేశ్వరరావు)కు అంతర్జాతీయ స్థాయిలో..అరుదైన గౌరవం లభించింది.సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్ సందర్భంగా.. డిసెంబర్ 13,2025న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో.. యూనివర్సిటీ వ్యవస్థాపకుడు,ఛైర్మన్ డా.పి.మాన్యువెల్ చేతుల మీదుగా నగేష్ ఈ గౌరవాన్ని అందుకున్నారు.విద్య, ఆరోగ్యం,పేదల సంక్షేమం,హక్కుల సాధన,సామాజిక న్యాయం వంటి రంగాలలో దుర్గం నగేష్ గత 20 ఏళ్లుగా.. చేస్తున్న నిరంతర సేవ, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని యూనివర్సిటీ బోర్డు సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా..దుర్గం నగేష్ మాట్లాడుతూ,ఈ గౌరవం తనకు మాత్రమే కాదని,సమాజ మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.ఈ అవకాశం కల్పించిన యూనివర్సిటీ వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ పి.మాన్యువేల్ కు,డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్ కు,తనకు అండగా అందగా నిలిచిన తల్లిదండ్రులకు భార్య ప్రమీలకు సమతా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు,దుర్గం నగేష్ సేవా ప్రస్థానంలో..ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.పలువురు ప్రజా సంఘాల నాయకులు,స్వచ్ఛంద సేవకులు ఆయనను అభినందించారు.

# కాలానికి అనుగుణంగా మారడానికి సిద్ధం

హైదరాబాద్: భారత వైమానిక దళంలోని వివిధ శాఖలకు చెందిన ఫ్లైట్ క్యాడెట్ల ప్రీ-కమిషనింగ్ శిక్షణ విజయవంతంగా పూర్తయినందుకు గుర్తుగా హైదరాబాద్‌లోని దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన 216 కోర్సు కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (%జ+ూ%)లో జనరల్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ... యుద్ధం, యుద్ధతంత్రం ఒక పెద్ద విప్లవపు అంచున ఉన్నాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ శనివారం పేర్కొన్నారు.

# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు



**- శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

రామగుండం డిసెంబర్ 13,( నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి,అంతర్గం, జూలపల్లి,ధర్మారం 04 మండలాలలో 73 గ్రామపంచాయతీలు .97..పోలింగ్ కేంద్రాలలో,684 పోలింగ్ లొకేషన్స్,మంచిర్యాల జోన్ పరిధిలో..బెల్లంపల్లి, కన్నేపల్లి,భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్,వేమనపల్లి 07 మండలాలలో..114. గ్రామపంచాయతీలు,112 పోలింగ్ కేంద్రాలలో,724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680..మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు- 1161 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు..519 కలవు.రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లుడీసీపీ02,ఏసీపీ 07, సీ ఐ లు - 30, ఎస్ ఐ లు - 95,ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు-520,హోం గార్డులు-240,ఆర్మడ్ సిబ్బంది-190,క్యూఆర్టీ టీమ్స్-32రూట్ మొబైల్ పార్టీలు - 62,మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు..1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం.ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం.అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం.చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి,భద్రత కట్టుదిట్టం చేశాం.ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే,స్థానిక పోలీస్,డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు.పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో.. నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# రోడ్లపై కోళ్ల వ్యర్థ పార్థార్థాలు పడేస్తున్న నిర్వాహకులు





**- కోళ్ల షాపు యాజమాన్యం లైసెన్స్ రద్దు చేసి చర్యలు**

**- బానోత్ సీతారాం నాయక్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి**

మహబూబాబాద్,13,డిసెంబర్,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్లే మున్నేరు వాగు ఏరియా 365 హైవే రోడ్డు పై కోళ్ల షాప్ లోని కోడి వ్యర్థ పదర్థాలు రాత్రి వేళల్లో వేస్తున్నరు దంతో ఆ ప్రాంతం అంత గబ్బు దూర్వసన వస్తున్నది దంతో మున్సిపాలిటీ సిబ్బంది ఈ రోజు క్లిన్ శుభ్రం చేసారు మహబూబాబాద్ నుండి జమండ్ల పల్లి గూడూరు నర్సంపేట వరంగల్ కు వెళ్లే రవాణా దారులతో పాటు అటుగా వెళ్లే టూ విల్లర్ పాదాచారులకు కోళ్లి పోయిన కోళ్ల పొట్ట పేగులు వ్యర్థ పద్దర్థాలతో చాలా దుర్వాస రావడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు గత చాలా కాలంగా ఈ దూర్వసనతో ఆ ప్రాంతంలోని ఉండే తండా కాలనీ ప్రజలు అనేక సార్లు మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన కూడా ఇంతవరకు చర్యలు తీసుకొలదని అన్నారు ఎప్పటికైనా అధికారులు కోళ్ల షాపు యాజమాన్యం పై చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో %జజ% కెమెరా వేర్పాటు చేయాలనీ లేని వెడల ప్రజలతో మున్సిపాలిటీ ముందు భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయాలుకు బానోత్ సుమన్ నాయక్.రాము నాయక్ వీరు నాయక్ ప్రకాష్ పాల్గున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మండల కార్యదర్శి శ్రీకాంత్

**- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



నేరడిగొండ /బోథ్ డిసెంబర్ 13(నిజం న్యూస్, ప్రతినిధి ):బోథ్ మండల బీజేపీ కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షుడు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కటకం శ్రీకాంత్ ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. శ్రీకాంత్ తో పాటు యువకులు ఆనంద్, సురేష్, సతీష్, హరీష్, సబిన్, రాహుల్, సీను, బన్నీ, సతీష్, ప్రవీణ్ గార్లతో పాటు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కటకం శ్రీకాంత్ మాట్లాడుతూ.బీఆర్ఎస్ పార్టీ మరియు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పై అభిమానంతో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. యువకులకు బంగారు భవిష్యత్తు కలదని, బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో యువకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, గంగుల మల్లేష్, మచెందర్, రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నియమాలను సక్రమంగా పాటించాలి.

**- సి ఐ రమేష్.**

గుడిహత్నూర్ డిసెంబర్ 13(నిజం చెపుతాం) పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల, 200 మీటర్ల వద్ద 144 సెక్షన్ అమలు, ప్రజల గుమి గూడి ఉండరాదు. సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్, పోలింగ్ కేంద్రాన్ని లోనికి అనుమతి లేదు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించాలి. రెచ్చగొట్టే వాక్యలు, సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసేలా పోస్టులు చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవు. ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదు, సంబంధిత అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజు నిర్వహించుకోవాలి. విజయ అనంతరం అదే రోజు టపాకాయలు పేల్చరాదు.ఒకటవ విడతలో ఈ నిబంధనలు ఉల్లంఘించిన ఉట్నూర్, నార్నూర్, ఇచ్చోడ, సిరికొండ మండలాలో 50 మందిపై 15 కేసులు నమోదయ్యాయి.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గుడిహత్నూర్ మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని ఇచ్చోడసిఐ రమేష్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిరభయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.- ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు .

- ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.
- విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు.
- ఒకటవ విడతలో ఈ నిబంధనలు ఉల్లంఘించిన ఉట్నూర్, నార్నూర్, ఇచ్చోడ, సిరికొండ మండలాలో 50 మందిపై 15 కేసులు నమోదయ్యాయి.

సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు.